# ప్రజల మాట ప్రగతి బాట

## అశ్వారావుపేట, ఇల్లెందు నియోజకవర్గం



అమ్మవారికి పూజలు చేస్తున్న భక్తులు



అన్నపురెడ్డిపల్లిలో...



సరస్వతిదేవి అవతారంలో అమ్మవారు



దమ్మపేటలో...

## సరస్వతీ నమోస్తుతే..!

అశ్వారావుపేట, ఇల్లెదు నియోజకవర్గాల్లోనిఅన్ని మండలాల్లో దేవీ నవర్రాత్రి ఉత్సవాల్లో భాగంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక మండపాల్లో కొలువైన అమ్మవారం శుక్రవారం సరస్వతీ అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా భక్తులు ప్రత్యేక పూజలు, అభిషేకాలు, నైవేధ్యాలు సమర్పించారు. అనంతరం తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. పలు మండపాల వద్ద అమ్మవారికి కుంకుమ పూజలు నిర్వహించారు. చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించారు. భక్తులకు ఇబ్బందులు కలగకుండా నిర్వాహకులు ఏర్పాట్లు చేశారు.



టేకులపల్లిలో...

# అభివృద్ధి, సంక్షేమ పథకాలే గెలుపు ఆయుధాలు

- ప్రచారంలో కార్యకర్తలు సైనికుల్లా దూసుకుపోవాలి
- మెచ్చా గెలుపు కోసం సమష్టిగా పనిచేయాలి
- ముఖ్యకార్యకర్తల సమావేశంలో ఎంపీ నామా నాగేశ్వరరావు

ములకలపల్లి, అక్టోబర్ 20: బీఆర్ఎస్ ప్రభుత్వం తొమ్మిదిన్నరేళ్ల కాలంలో చేపట్టి అమలు చేసిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు, పథకాలే గెలుపునకు ఆయుధాలని ఎంపీ నామా నాగేశ్వరరావు అన్నారు. శుక్రవారం ములకలపల్లిలోని బీఆర్ఎస్ నేత శెనగపాటి సీతారాములు నివాసంలో జరిగిన ముఖ్యకార్యకర్తల సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్రాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేశారని, ఏజెన్సీ ప్రాంతంలో ఎమ్మెల్యే మెచ్చా నియోజకవర్గ అభివృద్ధిలో ముందున్నారన్నారు. మెచ్చా మచ్చలేని నాయకుడని..ఆయన గెలుపు కోసం కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ పథకాలతో పాటు కేసీఆర్ ప్రవేశపెట్టిన మేనిఫెస్టో అంశాలను ప్రతి గడపకూ తీసుకెళ్లి కార్యకర్తలు, నాయకులు ప్రజలకు వివరించాలని కోరారు. బూత్ లెవల్, జోనల్, సమన్వయ కమిటీలు కూర్చుని బీఆర్ఎస్, ఎమ్మెల్యే అభ్యర్థిని ఎలా గెలిపించుకోవాలో నిర్ణయించుకుని ఆ దిశగా ప్రచారంలో దూసుకుపోవాలన్నారు. కేసీఆర్‌ను మూడో సారి హ్యాట్రిక్ సీఎంగా గెలిపించేంతవరకు కార్యకర్తలు అవిశ్రాంత కృషిచేయాలన్నారు.

**కార్యకర్తలంతా సమష్టి కృషితో కలిసి పనిచేద్దాం : ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు**



మాట్లాడుతున్న ఎంపీ నామా నాగేశ్వరరావు

నియోజకవర్గ వ్యాప్తంగా కార్యకర్తలందరూ సమన్వయ లోపం లేకుండా అందరూ కలిసికట్టుగా ఉంటే రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్‌దే విజయమని, మీరంతా సమిష్టిగా ముందుకు సాగితే నా గెలుపు నల్లేరుపై నడకేనని ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. ఏజెన్సీ ప్రాంతమైనప్పటికీ అభివృద్ధి నిధులను కేసీఆర్, మంత్రి కేటీఆర్‌లు ఈ ప్రాంతానికి వరదలా ఇచ్చారని...ఆ నిధులతో నియోజకవర్గ అభివృద్ధి జరిగిందని ఈ విషయాన్ని ప్రతి గడపకూ వివరించాల్సిన బాధ్యత కార్యకర్తలదేనన్నారు. కార్యకర్తల అభిప్రాయాలను తమ పరిగణనలోకి తీసుకుంటామని..ఎవరికి ఏ ఇబ్బందికలగకుండా ముందుకు పోదామని వారికి హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఎంపీపీ మట్ల నాగమణి, దమ్మపేట జడ్పీటీసీ పైడి వెంకటేశ్వరరావు, ములకలపల్లి, దమ్మపేట మండలాల అధ్యక్షులు మోరంపూడి అప్పారావు, దొడ్డాకుల రాజేశ్వరరావు, ఖమ్మం, కొత్తగూడెం జిల్లాల రైతుబంధు సమితి కన్వీనర్లు నల్లమల వెంకటేశ్వరరావు, రావు జోగేశ్వరరావు, సర్పంచ్‌లు కారం సుధీర్, శ్రీను, సుధాకర్, రాజేశ్, నాగరాజు, పెంటయ్య, ఎంపీటీసీ మెహరామణి, నాయకులు శెనగపాటి సీతారాములు, బండి కొమరయ్య, తుర్రం శ్రీను, పుష్పాల చందర్‌రావు, నందమూరి సురేశ్, కోండ్రు సుందర్‌రావు, అడుసుమిల్లి రమణ, చీకటి ప్రకాశ్, గుంట్రు కృష్ణ, తాటి ప్రవీణ్, పుష్పాల సాయి, భూమయ్య, తాండ్ర ప్రభాకర్ పాల్గొన్నారు.

## మంత్రి హరీశ్‌రావును కలిసి మద్దతు తెలిపిన టీఎంఆర్‌పీఎస్

ఇల్లెందు/ఇల్లెందు రూరల్, అక్టోబర్ 20 : తెలంగాణ మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకి మద్దతు తెలుపుతున్నట్లు మంత్రి తన్నీరు హరీశ్‌రావుకు ఆ సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు మేకల శ్యాం మాదిగ తెలిపారు. హైద్రాబాద్‌లోని ఆయన క్యాంపు కార్యాలయంలో శుక్రవారం కలిసి తెలిపారు. దళిత వర్గాల సంక్షేమానికి, అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి కేసిఆర్ కట్టుబడి ఉన్నారని మంత్రి హరీష్‌రావు స్పష్టం చేశారని తెలిపారు. బీఆర్ఎస్ పార్టీకి అండగా ఉండాలని కోరారన్నారు. మంత్రి హరీశ్ రావు ఇచ్చిన హామీల మేరకు టీఎంఆర్‌పీఎస్ రాష్ట్ర కమిటీ మద్దతిచ్చేందుకు అంగీకరించందన్నారు. మంత్రిని కలిసిన వారిలో వ్యవస్థాపక అధ్యక్షుడు ఇటుక రాజు మాదిగ, రాష్ట్ర అధ్యక్షుడు సింగిరెడ్డి పరమేశ్వర్ మాదిగ, రాష్ట్ర కార్యదర్శి సిరిసిల్ల బాలరాజు, రాష్ట్ర నాయకులు గుండా రమేశ్, వివిధ జిల్లాల బాధ్యులు ఉన్నారు.



# సీఎం కేసీఆర్‌తోనే జనరంజక పాలన

**ఇల్లెందు ఎమ్మెల్యే బానోత్ హరిప్రియానాయక్**

**బయ్యారంలో సన్నాహక సమావేశంలో పార్టీ శ్రేణులకు పిలుపు**

బయ్యారం, అక్టోబర్ 20 : బీఆర్ఎస్ పార్టీ పేద ప్రజలకు అండగా నిలుస్తుందని ఎమ్మెల్యే హరిప్రియానాయక్ అన్నారు. వచ్చే నెల ఒకటిన ఇల్లందులో జరిగే సీఎం కేసీఆర్ ప్రజాఆశీర్వాద సభ విజయవంతం కోసం శుక్రవారం ఆమె బయ్యారం మండలకేంద్రంలోని కోదండ రామచంద్ర స్వామి ఫంక్షన్ హాల్‌లో మండల నాయకులు, కార్యకర్తలతో సన్నాహక సమావేశం నిర్వహించి దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా సీఎం కేసీఆర్ జనరంజక పాలన అందిస్తున్నట్లు తెలిపారు. దేశంలో ఎక్కడా లేని పథకాలను రాష్ట్రంలో అమలు చేస్తూ ప్రతి కుటుంబానికి అండగా నిలిచారని తెలిపారు. అభివృద్ధికి ఆమడదూరంలో ఉన్న ఇల్లందు నియోజకవర్గంలో గిరిజన గ్రామాలు సీఎం కేసీఆర్ తీసుకొన్న నిర్ణయాలతో నేడు అభివృద్ధిపథంలో పయనిస్తున్నాయన్నారు. సీఎం కేసీఆర్ సహకారంతో రూ.1800 కోట్లతో నియోజకవర్గాన్ని అభివృద్ధి చేశామని తెలిపారు. ఇల్లందు ప్రజల చిరకాలవాంఛ అయిన బస్సు డిపోను ఏర్పాటు చేసుకోగలిగామన్నారు. ఇల్లందు అభివృద్ధికి సహకరించిన ముఖ్యమంత్రి కేసీఆర్ గారికి ధన్యవాదాలు తెలియజేస్తూ, బీఆర్ఎస్ పార్టీని గెలిపిస్తామని తెలియజేసేలా ప్రతి ఒక్కరూ ప్రజాఆశీరాద్వ సభకు తరలిరావాలని కోరారు. సభ విజయవంతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలన్నారు. కేసీఆర్ మూడోసారి ముఖ్యమంత్రి అవడం ఖాయమని, మీ ఇంటి ఆడబిడ్డగా ఆశీర్వదించి గెలిపించాలని కోరారు. అనంతరం జడ్పీ చైర్‌పర్సన్ బిందు మాట్లాడుతూ.. ఆసరా పింఛన్లు, కల్యాణలక్ష్మి, షాదీముబారక్, దళితబంధు, బీసీబంధు, మైనారిటీ బంధు, రైతు బంధు, రైతు బీమా, కేసీఆర్ కిట్, డబుల్ బెడ్రూం ఇండ్లు, గృహలక్ష్మి, మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ, పోడు భూములకు పట్టాల పంపిణీ వంటి అనేక పథకాలను బీఆర్ఎస్ ప్రభుత్వం పేదల కోసం అమలు చేస్తున్నదన్నారు. అనంతరం బయ్యారం బస్టాండ్ సెంటర్‌లో బీఆర్ఎస్ కార్యాలయాన్ని ఎమ్మెల్యే, జడ్పీ చైర్‌పర్సన్ ప్రారంభిచారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ తాత గణేశ్, పీఏసీఎస్ చైర్మన్ మూల మధుకర్‌రెడ్డి, వైస్ చైర్మన్ గంగుల సత్యనారాయణ, ఉపాధ్యక్షులు బానోత్ మురళీకృష్ణ తదతరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే హరిప్రియానాయక్

### పశువుల అపహరణ

ములకలపల్లి, అక్టోబర్ 20: గుర్తుతెలియని వ్యక్తులు పశువులను అపహరించిన ఘటన మండలంలోని రాజీవ్‌నగర్‌లో గురువారం అర్ధరాత్రి చోటుచేసుకున్నది. రాజీవ్‌నగర్‌లో బిట్టా రాంబాబు, కోండ్రు చిన్ననాగులు, మడకం ఇరామరాజు, సోయం బాబులకు చెందిన మూడు ఎద్దులు (పశువులు), ఒక ఆవును గుర్తుతెలియని వ్యక్తులు అపహరించారు. బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసినట్లు ఏఎస్సై తెలిపారు.

### ముమ్మరంగా వాహనాల తనిఖీ

అన్నపురెడ్డిపల్లి, అక్టోబర్ 20: ఎన్నికల కోడ్ అమలు నేపథ్యంలో పోలీసులు తనిఖీలను ముమ్మరం చేశారు. ఓటర్లను ప్రలోభ పెట్టేందుకు డబ్బు, మద్యం తరలించే వారి పై నిఘా పెంచారు. చెక్‌పోస్టుల వద్ద 24 గంటల పాటు బందోబస్తు నిర్వహిస్తున్నారు. జిల్లా సరిహద్దు ప్రాంతమైన బూర్గ్గూడెం జాతీయ రహదారి పై చెక్‌పోస్టును ఏర్పాటు చేశారు. అనుమానం ఉన్న ప్రతి వాహనాన్ని తనిఖీ చేస్తున్నారు.

### పోలింగ్ కేంద్రాల్లో అన్ని వసతులను కల్పించాలి

అన్నపురెడ్డిపల్లి, అక్టోబర్ 20: త్వరలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల నిర్వాహణకు పోలింగ్ కేంద్రాల్లో అన్ని వసతులు కల్పించాలని నోడల్ అధికారి రామం ఆదేశించారు. శుక్రవారం మండలంలోని పోలింగ్ కేంద్రాలను ఆయన పరిశీలించి, సిబ్బందికి సలహాలు, సూచనలు చేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ జగదీశ్వర్ ప్రసాద్, ఎంపీడీవో అన్నపూర్ణ, ఎస్సై షాహీనా, ఏపీఎం రాంభద్రయ్య, ఆర్ఐ మధు, సిబ్బంది పాల్గొన్నారు.

### ఆడపడుచుల ఆత్మగౌరవం బతుకమ్మ ఏపీఎం దుర్గారావు

ఇల్లెందు రూరల్, అక్టోబర్ 20 : ఆడపడుచుల ఆత్మగౌరవం బతుకమ్మ పండుగని ఏపీఎం దుర్గారావు అన్నారు. శుక్రవారం నటరాజ మండల మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో బతుకమ్మ పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బతుకమ్మ పండుగ విశిష్ఠ, వైభవాన్ని దేశ, విదేశాల్లో చాటేలా బతుకమ్మ పండుగను నిర్వహించుకుంటున్నామంటే సీఎం కేసీఆర్‌తోనే సాధ్యమైందన్నారు. తెలంగాణలోని మహిళలు నేడు అన్ని రంగాల్లో ముందున్నారన్నారు. పూల పండుగను ఎంతో ఘనంగా ప్రతీ ఊరు వాడలో జరుపుకుంటూ తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలను తొమ్మిదిరోజుల పాటు మహిళలు చాటుతున్నారన్నారు. కార్యక్రమంలో మండల మహిళా సమాఖ్య సభ్యులు నాగమణి, సౌజన్య, నాగేంద్ర, సర్ణలత, నందకుమారి, సంపత్, లాలయ్య, కొమ్మాలు, ప్రగతి, గ్రామ సంఘాల ప్రతినిధులు, గ్రామ సంఘ సహాయకులు విజయలక్ష్మి, సరిత, అటెంబర్ సంధ్య పాల్గొన్నారు.



బతుకమ్మ ఆడుతున్న మహిళలు

### గుండెపోటుతో ఏఎస్సై మృతి

టేకులపల్లి, అక్టోబర్ 20 : మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌లో పనిచేస్తున్న ఏఎస్సై భూక్య కృష్ణ (61) శుక్రవారం ఉదయం గుండెపోటుతో మృతిచెందాడు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. ఏఎస్సై కృష్ణ కుటుంబ సభ్యులు పాల్వంచ పెద్దమ్మగుడికి వెళ్లి పూజలు నిర్వహించి కృష్ణకు ఫోన్ చేయగా ఎంతసేపటికీ ఫోన్ ఎత్తకపోవడంతో పక్కనే ఉన్న వారికి ఫోన్ చేసి విషయం చెప్పారు. వారు వెళ్లి చూడగా కృష్ణ కిందపడి నిర్జీవంగా ఉండడంతో విషయాన్ని కుటుంబ సభ్యులకు తెలిపారు. వెంటనే కుటుంబ సభ్యులు ఇంటికి వచ్చి చూడగా అప్పటికే కృష్ణ మృతి చెంది ఉన్నాడు. కృష్ణ స్వగ్రామం నేలకొండపల్లి మండలం, మంగాపురం తండా. 1987లో కృష్ణ కానిస్టేబుల్‌గా ఎంపికై జిల్లాలోని పలు స్టేషన్లలో విధులు నిర్వహించాడు. 2018లో ఏఎస్సైగా ఉద్యోగోన్నతి పొందాడు. టేకులపల్లి స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్నాడు. కృష్ణ మృతితో గ్రామంలో విషాదచాయలు అలుముకున్నాయి. విషయం తెలుసుకున్న డీఎస్పీ రమణమూర్తి, సీఐ ఇంద్రసేనారెడ్డి, ఎస్సై గన్‌రెడ్డి రమణారెడ్డి, ఎస్‌బీ ఎస్సై రాజేందర్, కానిస్టేబుల్స్ కృష్ణ మృతదేహానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. మృతునికి భార్య జ్యోతి(సక్కుబాయి), కుమారుడు మహేశ్, కుమార్తె దివ్య ఉన్నారు.

### నేడు నాగుపల్లిలో డ్యాన్స్ పోటీలు

దమ్మపేట, అక్టోబర్ 20: విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకుని నాగుపల్లి అరుణోదయ నాట్యమండలి 40 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఉమ్మడి జిల్లా స్థాయిలో డ్యాన్స్ పోటీలను శనివారం రాత్రి 8 గంటలకు స్థానిక రామాలయంలోని అరుణోదయ కళాప్రాంగణంలో నిర్వహిస్తున్నట్లు అరుణోదయ నాట్యమండలి నిర్వాహకులు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.